మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# ఒకే డెంటిస్ట్ 72మంది ఓపీ..

### అధ్వానంగా వెల్నెస్ సెంటర్ సేవలు.. మందులు లేక వాళ్ళు వెనుతిరిగిన వైనం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానాలో కొనసాగుతున్న వెల్నెస్ సెంటర్ సేవలు మరింత అద్వాన్నంగా మారాయని పెన్షనర్లు వృద్ధులు ఆరోపిస్తున్నారు. జర్నలిస్టులు రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సేవల కోసం గత ప్రభుత్వం వెల్నెస్ సెంటర్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. అయితే కొన్ని నెలల పాటు వెల్నెస్ సెంటర్లో మందులు లేకపోయినా కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు అడిగినా రేపు వస్తాయి ఎల్లుండి వస్తాయి అనే పదం తప్ప మందు గోళీలు సరిపడా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెల్నెస్ సెంటర్ మొత్తంలో ఆదివారం కేవలం ఒకే ఒక డెంటిస్ట్ డాక్టర్‌తో సేవలు అందించడం గమనార్హం. ఆదివారం మహబూబ్నగర్ వెల్లె సెంటర్ కు 72 మందికి ఓపి సేవలందించారు. 72 మంది వివిధ రకాల సమస్యలతో వెన్న సెంటర్ కు వచ్చినప్పటికీ దవాఖానాలో కేవలం ఒకే డెంటిస్ట్ ఉండడంతో చేసేది ఏమీ లేక ఉన్న ఒకటి రెండు మందు బిల్లలు తీసుకుని వెనుదిరిగారు. ఎల్ ఎస్ సెంటర్ కు వచ్చే వ్యాధిగ్రస్తులలో ప్రధానంగా షుగర్ బిపి వ్యాధిగ్రస్తులే ఉంటారు. అయితే కనీసం షుగర్ బిపి వ్యాధి వారికి సరిపడా మందులు కూడా లేకపోవడంతో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసిన ఉద్దేశం నెరవేరడం లేదు.


మహబూబ్‌నగర్ వెల్నెస్ సెంటర్

# డిసెంబర్ 9లోపు పూర్తి ప్యాకేజీ చెల్లిస్తాం..

### ఉదండాపూర్ నిర్వాసితులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి భరోసా

### రూ.250 కోట్ల ప్యాకేజీ మంజూరుకు కృషి


అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు వినూత్న రీతిలో వేల మందికి భోజనం పెట్టి వారికి రావలసిన ప్రతి పైసా అందే వరకు వారికి అండగా నిలుస్తానని దీనికోసం ఏం చేయడానికైనా తాను సిద్ధమేనని ప్రకటించి నిర్వాసితుల గుండెల్లో కొండంత భరోసా నింపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల గూడును గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టించుకో పోగా వారి సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో వారికి అండగా నిలబడతానని అవసరమైతే సర్కారుతోనైనా కలబడుతానని హామీ ఇచ్చి రంగంలోకి దిగిన అనిరుద్ రెడ్డి తన నిర్విరామ ప్రయత్నాలతో ఒకవైపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని రూ.25 లక్షల కు పెంచే విషయంగా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెస్తూనే, మరొకవైపు మూడు విడతలుగా రూ.250 కోట్లను నిర్వాసితుల ప్యాకేజీ కోసం మంజూరు చేయించారు. లక్షల మంది రైతుల బాగు కోసం ఉదండాపూర్ నిర్వాసితులు చేసిన త్యాగం అమూల్యమైనదని ఆ త్యాగధనుల కోసం చివరి వరకు తాను అండగా నిలబడతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఉదండాపూర్ ప్రాజెక్టులో భాగమైన వల్లూరు గ్రామం వద్ద వేలాదిమంది నిర్వాసితులతో సహపంతి భోజనం చేశారు. వారికి తానే స్వయంగా అన్నం వడ్డించారు. పుట్టి పెరిగిన ఊర్లను, ఇళ్లను పోగొట్టుకుంటున్నామన్న బాధతో కంటతడి పెట్టుకుంటున్న వారికి భుజం తట్టి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేసి ఉదండాపూర్ భూ నిర్వాసితులకు మనం అండగా ఉండాలి, నీవు వెళ్లి వారికి నా తరఫున భోజనం పెట్టమనిచెప్పారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. డిసెంబర్ 9వ -మిగతా3లో..



# జోరందుకున్న వరినాట్లు..

### పొలాల బాట పట్టిన రైతులు

### వేల ఎకరాల్లో వరి సాగు...

### బిజీబిజీగా రైతన్న,కూలీలు.

**నర్వ ఆగస్టు 3 ప్రభాత వార్త :** పల్లెలన్నీ పచ్చని పంట పొలాలతో కళకళలాడుతూ దర్శనమిస్తున్నాయి. పల్లెల్లోని జనం, రైతన్నలంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వారం రోజుల క్రితం నర్వ మండల పరిధిలోని పలు గ్రామాల్లోని చెరువులకు సంగంబండ, రిజర్వాయర్ నుండి నీటిని వదలడంతో గ్రామాల్లోని చెరువులు నిండాయి. దీంతో చెరువుల కింద భూములు ఉన్న ఆయకట్టు రైతులు జోరుగా వరి నాట్లు వేసుకుంటున్నారు. సంగం బండ, భూత్ పూరు రిజర్వాయర్ల నుండి కాలువల ద్వారా నీటిని వదలడంతో పాటు అరకొరగా కురుస్తున్న వర్షం తోనే నారు మడులను వేసుకుని సిద్ధం చేసుకున్న రైతులు రిజర్వాయర్ల ద్వారా కాలువల గుండా నీటిని వదలడంతో నాట్లు వేసుకునే రైతులు వరి వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. మక్తల్ నియోజక నియోజక వర్గంలోని సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల ద్వారా కాల్వలకు నీటిని వదిలి చెరువులు నిండడంతో పల్లెల్లో రైతులు వ్యవసాయ పనులను జోరుగా ప్రారంభించారు. ప్రస్తుతం పల్లెల్లో చెరువుల కింద, బోరుబావుల కింద ఉన్నటువంటి పంట పొలాలు పచ్చని పంటలతో కళకళలాడుతున్నాయి. వేల ఎకరాలలో వరి సాగు ... నర్వ మండలం లో రిజర్వాయర్ నీటితో కాలువల ద్వారా నిండిన



చెరువుల కింద ఆయకట్టు ద్వారా వేల ఎకరాలలో వరినాట్లు వేస్తున్నారు. చెరువులు నిండి నీరు సమృద్ధిగా ఉండడం తో రైతులు ఎక్కువ మొత్తంలో వరిని సాగు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదివరకే కొందరు రైతులు ఆరుతడి పంటలు అయినటువంటి పత్తి, ఆముదాలు, కంది పంటలను వేసుకున్నారు. మండలంలోని లంకాల, రాజు పల్లి, జక్కన్న పల్లి, లక్కర దొడ్డి, కొత్తపల్లి, కల్వాల్, సీపూర్, రాంపూర్, రాయికోడ్ తదితర గ్రామాలకు కాలువల ద్వారా నీరు చేరుతుంది. చెరువులు నిండడంతో పాటు కాలువల ద్వారా వస్తున్న నీటికి మోటార్లను ఏర్పాటు చేసుకొని కూడా వరి సాగు చేస్తున్నారు. కాలువల ద్వారా నీరు వచ్చి చెరువులు చెరువులు నిండడం తో మండలంలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. రిజర్వాయర్ల ద్వారా నీటిని వదిలి చెరువులు నింపడం పట్ల ప్రజా ప్రతినిధుల కు అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. జోరుగా పంటలను సాగుచేస్తున్నందుకు రైతులు, గ్రామాల ప్రజలు, కూలీలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

### గులాబీకి గుడ్ బాయ్

# చెప్పనున్న గువ్వల...?

### కమలం గూటికి చేరేందుకు ప్రయత్నం....



**వంగూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ గులాబీపార్టీకి గుడ్ బాయ్ చెప్పి కమలం గూటికి చేరేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని విశ్వాసనీయ సమాచారం. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అచ్చంపేట నియోజకవర్గంలో తనదైన శైలిలో ఉద్యమానికి ఊపిరి పోసి రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా కొనసాగి, ప్రభుత్వ విప్‌గా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ నేడో, రేపో కాషాయ దళంలో చేరనున్నారని విశ్వాసనీయ సమాచారం. ఇదే విషయమై నాగర్‌కర్నూల్‌కు చెందిన ఓ బిజేపి ముఖ్యనేతకు సమాచారం అందించినట్లు , తన అనుచరదలానికి ఫోన్ చేసి అభిప్రాయాలు తీసుకుని పార్టీ మారేందుకు సిద్ధం కావాలనే సమాచారాన్ని అందిస్తున్నారని సమాచారం. బిఆర్ఎస్‌ను వీడేందుకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణ నుంచి బిసి రిజర్వేషన్‌కు తొలి అడుగు

### ఢిల్లీలో చర్చించేలా చేసిన సిఎం రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### 33 జిల్లాలో బిసి భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ గురించి దేశ రాజధాని డిల్లీలో చర్చించేలా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని పాత పాలమూరులోని మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలులో జరిగిన బిసి కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజంయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన అనగారిన వర్గాల స్థితి గతులను ఆయన స్వయంగా గమనించారని, విద్యా ,ఉద్యోగం ,ఉపాధి అవకాశాలు పెరిగితేనే బిసిలు స్థితిగతులు పెరుగుతాయని భావించారని, బిసిలకు రిజర్వేషన్ ఉంటేనే వారి స్థితి గతులు మారుతాయని రాహుల్ గాంధీ గారు ఆలోచన చేశారన్నారు. బిసిలకు రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. ముఖ్యమంత్రి చిత్తశుద్ధితోటి బిసిలకు 42 రిజర్వేషన్ అమలు చేయడం కోసం కుల గణన చేయించి, న్యాయనిపుణులతోటి సలహాలు తీసుకుని, అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేసి బిసి రిజర్వేషన్ చట్టం చేసి, దానిని కేంద్రానికి పంపించామని ఆయన చెప్పారు. బిసిల పార్టీగా చెప్పుకునే బిజేపి పార్టీ , బిసిల రిజర్వేషన్ చట్టాన్ని ఏదో ఒక సాకు చూపి కావాలనే బిసిల రిజర్వేషన్ చట్టం అమలు -మిగతా3లో..


# పారదర్శకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు...

### -మంగళవారం ఖాళీల వారీగా తుది జాబితా విడుదల: డీఈఓ రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభమైందని, ఉపాధ్యాయుల పదోన్నతులను సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని నాగర్‌కర్నూల్ జిల్లావిద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయుల నుంచి 39 మంది జీహెచ్ఎంలుగా, 109మంది స్కూల్ అసిస్టెంట్లు, 22 మంది పీఎస్ హెచ్ఎంలు పదో న్నతి పొందనున్నారని ఆయన తెలిపారు. ఆదివారం డీఈఓ కార్యాలయంలో ఇటీవలే విడుదలచేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాపై ఉపాధ్యాయుల నుండి అభ్యంతరాలను స్వీకరించినట్లు డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఆధారంగానే ఉపాధ్యాయుల పదోన్నతి ప్రక్రియలు చేపట్టనున్నట్లు డీఈఓ తెలిపారు. ముందుగా నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 36 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంలు, 3 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంల పదోన్నతులకై జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్‌ల సీనియారిటీ జాబితాను ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ గారికి పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.
జిహెచ్ఎంల పదోన్నతుల వివరాలు ఆర్జెడి కార్యాలయం నుండి వెల్లడి కానున్నాయని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లాలో ఖాళీల ఆధారంగా అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్ జి టి)ల సీనియారిటీ జాబితా ప్రకారం 138 మంది ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా పదోన్నతులను కల్పించనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. లోకల్ బాడీ పాఠశాలల్లో ఖాళీల వారిగా పదోన్నతుల వివరాలు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా (ఎల్ఎఫ్ఎల్) 22 మంది, గణితంలో 11మంది, భౌతిక శాస్త్రం లో ఇద్దరికీ, జీవశాస్త్రంలో 16మందికి, సాంఘిక శాస్త్రంలో 25 మందికి, హిందీలో 10 మందికి, తెలుగులో 8 మందికి, ఇంగ్లీషులో 8 మందికి, ఫిజికల్ డైరెక్టర్‌గా ఒక్కరికి, లోకల్ బాడీ ఉర్దూ మీడియంలో గణితంలో ఒక్కరికి, బయో సైన్స్ లో ఒక్కరికి, సోషల్ లో ఇద్దరికీ, స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ లాంగ్వేజ్ లో ముగ్గురికి, ఉర్దూ, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ లో 15 మంది లోకల్ బాడీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనున్నట్లు డీఈఓ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో గణితంలో ఒక్కరికి, ఫిజికల్ సైన్స్‌లో ఇద్దరికీ, బయో సైన్స్ ఒక్కరికి ఇంగ్లీషులో ఇద్దరికీ, సోషల్ లో ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సజావుగా సమర్థవంతంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను విద్యాశాఖ ఆన్లైన్‌లో నమోదు చేశామని, మంగళవారం సబ్జెక్టుల వారిగా పాఠశాలల ఖాళీల వివరాలతో పాటు ఉపాధ్యాయుల ప్రమోషన్ల తుది జాబితాను విడుదల చెయ్యనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావ్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు శెట్టి, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు
- గిరిజన ఆదివాసి ఉపాధ్యాయులతో సమావేశం
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అచ్చంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** సర్కార్ బడులను బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్యను ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గం కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో గిరిజన ఆదివాసి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గిరిజన ఆదివాసి ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గిరిజన ఆదివాసి ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలు, మౌళిక వసతుల సమస్యలు ఉంటే వెంటనే తమ -మిగతా3లో..

### ఒకరికి తండ్రి, మరొకరికి తాత ఆశయానికి

# ఊపిరి అందేనా..?


కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, మద్యం సీసాలు

- ఎంతోమందికి విద్యా తార్కాణం.. చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- 41 ఏళ్లు గడుస్తున్న రేకుల షెడ్డులోనే
- తనయ ఎంపీ - మనవరాలు ఎమ్మెల్యే


శిథిల వ్యవస్థకు చేరిన కళాశాల భవనం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కళాశాల ప్రస్థానం: .. జిల్లా కేంద్రంలో ఏకైక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1984 సం॥ లో ఉన్నత విద్యావంతులైన నిరుద్యోగుల చేత బిఎ, బికామ్ కోర్సులతో సూర్యలక్ష్మి ప్రవేట్ డిగ్రీ కళాశాల గా స్థాపించబడింది. తర్వాత స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి చేత కరస్పాంటెడ్‌గా ఉంటూ సూర్యలక్ష్మి ఎడ్యుకేషనల్ సొసైటీగా అభివృద్ధి చెందుతూ 1987-89 విద్యా సం॥లో బీఎస్సీ ఫిజికల్ సైన్స్ లైఫ్ సైన్స్ కోర్సులు ప్రారంభించారు. తర్వాత 1990 సం॥లో బిఏ బీకాం కోర్సులు గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌లో అడ్మిట్ కాబడినవి , 1994 లో బీఎస్సీ బీకాం కంప్యూటర్ సైన్స్ కోర్సులలో ప్రారంభించబడింది. విద్యార్థులకు ఫీజులు భారమై ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో కళాశాల యజమాన్యం కళాశాలను ప్రభుత్వానికి అప్పగించడానికి ముందుకు వచ్చిన క్రమంలో 2004 సంవత్సరంలో ప్రభుత్వం జీవో నెంబర్ 3 విడుదల చేస్తూ ప్రభుత్వ పరంగా మారిన ఏడెడ్ కోర్సులు, ఎయిడెడ్ స్టాఫ్ మాత్రము ప్రభుత్వం లోకి తీసుకోబడింది. అన్ ఎయిడెడ్ కోర్సులో చదివిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ ప్రాంతం మేధావులు చేసిన అనేక ఉద్యమాలు, పోరాటాల కారణంగా 2018 సంవత్సరంలో జీవో నెంబర్ ఎంఎస్ (1) ప్రకారం శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక డిగ్రీ కళాశాలగా పూర్తిస్థాయిలో ప్రభుత్వపరంగా మారిపోయింది.

**ప్రస్తుత పరిస్థితి ..**

ప్రస్తుతం ఇట్టి కళాశాలలో బిఏ బీకాం బీఎస్సీ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కలిపి దాదాపు 1700 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. 42 మంది టీచింగ్ స్టాఫ్ 24 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ కలిపి మొత్తం 66 మంది స్టాఫ్‌తో కొనసాగుతుంది. 2 ఎకరాలలో కళాశాల బిల్డింగ్, 8.13 ఎకరాల ఆటస్థలం ఉన్నటువంటి కళాశాల నేడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. 40 సం,ల క్రితం స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి పర్యవేక్షణలో ఈ సూర్యలక్ష్మి కాటన్ మిల్ ఆర్థిక సాయం అందించగా అలాగే స్థానిక రైతులచే నెహ్రూగంజ్ నుండి అందించిన ఆర్థిక సాయం చేత రేకుల షెడ్డులతో నిర్మించిన కళాశాల భవనం నేటికీ అలాగే కొనసాగుతుంది. ఆర్‌సిసి బిల్డింగు లేక ఎండాకాలంలో ఎండలకు వర్షాకాలంలో చినుకులకు రేకుల షెడ్డు కింద విద్యాభ్యాసం కొనసాగుతుంది. తరగతి గదుల కొరత విద్యార్థులకు క్లాస్ రూమ్ అవసరం ఎంతగానో ఉంది. పేట జిల్లా కేంద్రంలో మొట్టమొదటి డిగ్రీ కళాశాల ఇన్ని అవస్థలు ఉన్న కళాశాల ఎంతోమంది ఉన్నత స్థాయికి చేర్చినందుకు గాను 2023సం.లో న్యాక్‌చే బిప్లస్ గ్రేడ్ పొందడం కళాశాల విద్యాతార్కాణం.. ఇట్టి కళాశాలలో విద్యా భ్యాసం చేసిన ఎంతోమంది ఐఏఎస్ డిఎస్పి ఎస్పిపి ప్రొఫెసర్లు టీచర్లు డాక్టర్లు అనేకమందిని ప్రభుత్వ పరంగా ప్రైవేట్ పరంగా స్థిరపడుతూఉన్నతస్థాయికి ఎదిగారు. అందులో ప్రస్తుతం వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, ఏసీపి నరసింహ, డా. సత్య భాస్కర్ రెడ్డి ప్రొఫెసర్ ఎంవిఎస్ డిగ్రీ కళాశాల , కుమార స్వామి హెచ్‌సిసి అమెరికా, శశిధర్ హెచ్‌ఇఎల్, శ్రీహరి, రత్నాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, మొదలగువారు ఎంతోమంది అమెరికాలో ఉన్న స్థాయిలో స్థిరపడ్డారు, వారంతా ఈ కళాశాలలో విద్యా భ్యాసం చేసినవారే, విద్యార్థులకు డిజిటల్ సిస్టం ద్వారా క్లాసులు అధ్యాపకులు బోధిస్తున్నారు. పూర్తిస్థాయిలో స్పోర్ట్స్ సౌకర్యం కలదు. ఇంటర్ యూనివర్సిటీలో టోర్నమెంట్ లో పాల్గొనుటకు 16 మంది విద్యార్థులు కళాశాల నుండి సెలెక్ట్ అవడం జరిగింది. ఎన్‌సిసిలో బిసి గ్రేడ్లు కలిగిన విద్యార్థులు ఆర్మీలో పోలీసులుగా ఇతర డిపార్ట్మెంట్లో సెలెక్ట్ ఐనవారు ఎంతోమంది. 4 యూనిట్స్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ - మిగతా2లో..

## భూత్పూర్‌లో లెడ్‌స్క్రీన్,కిడ్స్‌వేర్‌లను
# ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం నూతనంగా ఏర్పాటైన మీఎస్ఎస్ లెడ్‌స్క్రీన్ సెంటర్, అరుణ కిడ్స్‌వేర్‌లను దేవరకద్ర ఎమ్మెల్యే గనినోళ్ల మధుసూధన రెడ్డి(జీఎంఆర్) ప్రారంభించారు. భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన శశిధర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన మీఎస్ఎస్ లెడ్‌స్క్రీన్‌ను, అమిస్తాపూర్‌కు చెందిన అరుణ ఆమె పేరు మీద ఏర్పాటు చేసిన అరుణ కిడ్స్‌వేర్‌ను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.కిడ్స్‌వేర్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే జీఎంఆర్‌ను నిర్వహకురాలు,కాంగ్రెస్ నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు.అమిస్తాపూర్‌లో కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఆగిరి రవి మాతృమూర్తి ఐదు రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం నిర్వహించిన దినకర్మకు ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరై ఆగిరి రవి కుటుంబ సభుల్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్ గౌడ్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మలతో పాటు నాయకులు శివరాములు,పవన్,మట్టి ఆనంద్,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.


భూత్పూర్‌లో లెడ్‌స్క్రీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## కోనేరులో పడి మృతి చెందిన
# విద్యార్థికి కుటుంబానికి ఆర్థికసాయం

**కల్వకుర్తి, ఆగస్టు 3ప్రభాతవార్త:**కల్వకుర్తి డివిజన్ పరిధిలోని వెల్దండ మండలంలోని గుండాల అంబరామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల కోనేరులో గత శివరాత్రి పర్వదినాన ప్రమాద ఘటనలో మృతి చెందిన పెరుమాళ్ళ ఓమేశ్ కుటుంబ సభ్యులకు ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుండి రూ.10 లక్షల చెక్కును విద్యార్థి తల్లి తండ్రులు పెరుమాళ్ళ రాములు పెరుమాళ్ళ లక్ష్మిలకు అందించారు. ఈ కార్యక్రమంలో గుండాల దేవాలయ కమిటీ చైర్మన్ మల్లేపల్లి సందీప్ రెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు మల్లేపల్లి పర్వత్ రెడ్డి, రాజేశ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు అరుణ్, కొమ్ము అంజయ్య,కొమ్ము లింగమయ్య, వావిళ్ళ తిరుపతయ్య, ఆలయ అర్చకులు కృష్ణయ్య, నరహరి శర్మ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థి తల్లిదండ్రులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## మిత్రమండలి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులందరూ ఒకచోట చేరుకుని సంబరాలు జరుపుకున్నారు.మిఠాయిలు తినిపించుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మిత్ర మండలి ద్వారా ప్రజలకు ఉపయోగపడే రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, సభ్యులు డి.మల్లేష్, సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య, గుత్తి రమేష్, సైదప్ప, వకిల్ ప్రశాంత్,గోపాల కృష్ణ,రాము లైబ్రరీ,బాలకిషన్,బాస్ తదితరులు పాల్గొన్నారు.


స్నేహితుల దినోత్సవం జరుపుకున్న మిత్రబృందం

## రానున్న ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలి
- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**వంగూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త:**బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆదివారం వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి బిజెపి కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భారత్ ప్రసాద్ పాల్గొని, ప్రజల మధ్యకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని, పలు రంగాల్లో అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని తెలిపారు. ముఖ్యంగా పక్కా ఇళ్ల నిర్మాణం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్, ముద్రా రుణాలు, గ్రామీణ రహదారి అభివృద్ధి వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిజెపి కార్యకర్తలు, నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీ గెలుపుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బిజెపి పటిష్టంగా నిలవాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతతో పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిన దృశ్యం

# బాబోయ్ దోమలు ..
## అంటురోగాల బారిన పడుతున్నా ప్రజలు

**చిన్న చింతకుంట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన ముసురు వర్షాలకు ఇండ్ల మధ్య, మురుగు కాలువల సమీపంలో పిచ్చి మొక్కలు ఎదగడంతో దోమలు విపరీతంగా పెరిగి ఎక్కడికి అక్కడ దోమలు కుట్టడంతో ప్రజలు అంటు రోగాల బారిన పడుతున్నారు.గ్రామాలలో పడిపోయిన ఇండ్లు, నీటి కుంటల సమీపంలో, ప్రభుత్వ కార్యాలయ పరిసరాల చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. అట్టి పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు సూచించకపోవడంతో ఆ పిచ్చి మొక్కల మధ్య పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తూ దుర్వాసన వస్తున్నాయని గ్రామాల్లోని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం గ్రామపంచాయతీలో నిధుల కొరత కారణంగా గ్రామస్థాయి అధికారులు పరిశుభ్రతపై దృష్టి సారించలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి.ఆరోగ్య వైద్య సిబ్బంది ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో నీటి నిలువను తొలగించుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పై కొంత అవగాహన కల్పిస్తున్న గ్రామాల్లో మెజార్టీ ప్రాంతాల్లో యధావిధిగా పిచ్చి మొక్కలు మొలచి దోమలు సావాసం గా మారడంతో డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇంటిముందు కూర్చుంటే దోమలు బెడద కారణంగా ఇంటి ముందు కుర్చలేకపోతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పిచ్చి మొక్కలను నాశనం చేసేందుకు గడ్డి మందు పిచికారి చేయాలని, మురుగు కాలువ లో బ్లీచింగ్ చల్లడం రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్న గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో అటువైపు గ్రామపంచాయతీ సిబ్బంది దృష్టి పెట్టలేక పోతున్నారు.ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలో పిచ్చి మొక్కలను నాశనం చేసే గడ్డి మందు ,దోమల అవశేషాలను నాశనం చేసే మందులను పిచికారి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఒకరికి తండ్రి, మరొకరికి తాత ఆశయానికి
# ఊపిరి అందేనా...?

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇట్టి కళాశాలలో కలదు. ఇంత చరిత్ర గాంచిన చదువుల నిలయం నేడు దీనస్థితి కి చేరుకొని భవనం శిథిలావస్థ కు చేరువలో ఉంది. గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సహకారంతో 2018 లో ప్రవేట్ కళాశాలను పూర్తి గా ప్రభుత్వ కళాశాల గా మారుస్తూ 2023 లో 2.1 కోట్ల బడ్జెట్ కళాశాల బిల్డింగ్ నిర్మాణం కై అమలు చేయించారు. చిట్టెం నర్సిరెడ్డి తన తండ్రి ఆశయం బ్రతికించలని తనయుడు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి కీలక పాత్ర వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో బడ్జెట్ నిలిచిపోయి అభివృద్ధి కుంటూ పడుతూ ముందుకు వెళ్ళకుండా ఆగిపోయిందే అనుకున్న సమయంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా సంఘాలు, ప్రస్తుతం అన్నిటికి సానుకూలమైన సమయం మళ్ళీ వచ్చిందని ఇక్కడ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు చిగురించే మోక్షం వచ్చిందనే భావన వ్యక్తం చేస్తున్నారు. చిట్టెం నర్సిరెడ్డి వారసత్వనికి రాజకీయంగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కూతురు డీకే అరుణ, రాష్ట్ర ప్రభుత్వంలో తనయుడు చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి కూతురు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా పట్టం కట్టి ఎన్నుకున్న ప్రాంత ప్రజలు కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా అనుకూలమని ఆశిస్తున్నారు. ఆడబిడ్డల ప్రయాణాలకు ఇబ్బంది కలుగుతూ హాస్టల్లో ఉంచి డిగ్రీ పీజీ ఉన్నత స్థాయి విద్యావాసం కోసం మహబూబ్ నగర్, హైదరాబాద్ లాంటి నగరంలో హాస్టల్ లో చేర్పించి లక్షలలో ఖర్చులు చేసుకునే పరిస్థితి ఉందంటూ బీద, మధ్యతరగతి కుటుంబలకు ఎంతో ఇబ్బందికరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి కళాశాలని మాడల్ డిగ్రీ కళాశాలగా ఏర్పాటుచేసి బాయ్స్ అండ్ గర్ల్స్‌లకి హాస్టల్ ఏర్పాటు చేసినట్లైతే ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం స్టాఫ్ కూడా అంత మాత్రమే ఉందని 9 మంది రిగ్యులర్ లెక్చరర్ మిగతా కాంట్రాక్టు మరియు గెస్ట్ లెక్చరర్‌లు ఉన్నట్లు ఇంకా రెగ్యులర్ స్టాఫ్ పెంచాలని విద్యార్థుల నుండి డిమాండ్ వినిపిస్తుంది. ఇదే కళాశాలలో డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ స్టడీ సెంటర్ కొనసాగుతుంది. కళాశాల యాజమాన్యం చెబుతున్న ప్రకారం ప్రస్తుతం 600 మంది విద్యార్థులకు అడ్మిషన్ లు కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో పిజి సెంటర్ ఎక్కడ లేదు కళాశాలకు హాస్టల్ వసతి కలిగించినట్లయితే డిగ్రీతో పాటు పీజీ కూడా అనుసంధానం జరిపితే చాలా మంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటు, దాదాపు 3,000 మంది ఈ ప్రాంతపు విద్యార్థులకు సహకారం కూడా అందుతుందని విద్యావంతులు విశ్లేషిస్తున్నారు. గ్రూప్ వన్, గ్రూప్ టు కోచింగ్ సెంటర్ క్లాసులను ఈ కళాశాలలో బీసీ, ఎస్సీ వెల్ఫేర్ వారు నిర్వహిస్తున్నారు..


రేకుల షెడ్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదన....**

కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేక ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి సాయంత్రం పూట కళాశాల కాలి ఉన్న గ్రౌండ్ లో మద్యం సేవిస్తూ అల్లరి చేస్తున్నారు. ఆది విద్యార్థుల చదువుకు ఇబ్బందిగా మారింది. అంటున్నారు. చాలామంది తోటి విద్యార్థులు కళాశాల భవన నిర్మాణ అవస్థలు చూసి ఇక్కడ చదువుకోవడానికి అంత గా ఆశక్తి చూపడం లేదని అంటున్నారు. స్థానికంగా విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి లేక పెద్ద నగరాలకు వెళుతున్నారని కళాశాలకు న్యాక్‌లో బి ప్లస్ గ్రేట్ ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని బీద విద్యార్థులకు అనుకూలంగా కళాశాలకు తీర్చిదిద్దాలని విదార్థులు కోరుతున్నారు.

## భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధర
# కనుగుణంగా పరిహారం అందించాలి

**పేట భూనిర్వాసితుల రాస్తారోకో భూనిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామరెడ్డి**

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం అందివ్వాలని కోరుతూ ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గత 20 రోజులుగా భూ నిర్వాసితులు జిల్లా కేంద్రంలో రీలే దీక్షలు చేస్తున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేసిన ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నాదని భూ నిర్వాసితుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం మొండి వైఖరితో ఉంటే భవిష్యత్తులో భూ నిర్వాసితులు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తారని హెచ్చరించారు. భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న ఎకరంకు పరిహారము 14 లక్షల రూపాయలు ఆమోదయోగ్యం కాదని ఆ డబ్బుతో మరో వంక భూమి కొనే పరిస్థితి లేదని అన్నారు.ప్రాజెక్టులకు భూములు ఇస్తున్న భూనిర్వాసితులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు.ప్రాజెక్టు కోసం తమ భూములను అప్పగిస్తున్న రైతులను కన్నీళ్లకు గురి చేయవద్దని వారిని శాశ్వత వలసదారులుగా తయారు చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మార్కెట్ ధరనిర్ణయించెందుకు న్యాయ కమిషన్ ఏర్పాటు చేయాలని బేసిక్ ధర ప్రకారం 2013 షేకరన చట్టాన్ని అమలు చేసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు.సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్ మాట్లాడుతూ అన్ని విధాలుగా వెనుకబడి గురైన నారాయణపేట ప్రాంతానికి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మంచిదేనని అయితే అదే స్థాయిలో భూనిర్వశితులకు కూడా ప్రభుత్వం ప్రాధాన్య ఇవ్వాలన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా వారికి పరిహారం అందించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సింగారం, హన్మంతు, సత్యనారాయణ గౌడ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి జిల్లా అధ్యక్ష కార్యదర్శి భాను, పవన్ పాల్గొన్నారు.


కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న భూ నిర్వాసితులు

# ప్రజా సమస్యలపై ఉద్యమించాలి : నాయకులు పిలుపు

**వీపనగండ్ల ఆగస్టు 3, ప్రభాతవార్త:** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల కేంద్రంలో కామ్రేడ్ నరసింహ భవన్ దగ్గర జనరల్ బాడీ సమావేశం ఆదివారం నాడు జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు మండల కో కన్వీనర్ ఆశన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి జితేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి ఆది గార్లు మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రజల దగ్గరికి వెళ్లి సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఆందోళనలో పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు నేటికీ కనిపించడంలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు చట్టం చేస్తామని చెప్పిన నేటికి అమలు కాలేదు, ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడంలో వైఫల్యం చెందుతుంది. ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మహిళలకు సమాన హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవి ప్రసాద్ గౌడ్, డి కృష్ణయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి జితేందర్, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి ఆది, ప్రజా సంఘాల నాయకులు చిన్న రాములు, మురళి, ఈశ్వర్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, సూర్యనారాయణ, రామకృష్ణ, లక్ష్మణ్, నవీన్, రాముడు, రామన్ గౌడ్, జానీ, శరత్, రేణుక, మంజుల, మాధవి, శ్రీనివాసులు, ప్రభు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డి బాల్ రెడ్డి


సమావేశానికి హాజరైన మహిళలు

## న్యాయమైన పరిహారం ఇవ్వాకుంటే
# న్యాయ పోరాటమే : బిజెపి నేత నాగు రావు నామాజీ

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాత వార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని లేకపోతే న్యాయ పోరాటం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ స్పష్టం చేశారు.ఆదివారం పెరపళ్ల గ్రామానికి చెందిన 69జి ఓ ఎత్తిపోతల పథకం భూసేకరణ నష్టపరిహారం కై బాధితులు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి నీ ఆదివారం నారాయణపేటలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రైతుల పరిహారం విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనీ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని లగచర్ల లో ఫార్మా కంపెనీ కోసం భూములు సేకరించి అక్కడ ఎకరాకు 23 లక్షల పరిహారం ఇచ్చి నారాయణపేట లో మాత్రం శాశ్వత సాగునీటి సమస్య పరిష్కారం కోసం రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వస్తుంటే ప్రభుత్వం మాత్రం అరకొరగా ఎకరాకు 14 లక్షల పరిహారం ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదనీ అన్నారు. న్యాయమైన పరిహారం ఇచ్చి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎత్తిపోతల పనులకు ఆటంకం జరగకుండానే న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. అందరికీ సమాన నష్టపరిహారం అందేలా తోడ్పడుతానని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు నందు నామాజి బి కే ఎస్ నాయకుడు మల్లప్ప కార్యకర్తలు ఉన్నారు.


బీజేపీ లీగల్ సెల్ నాయకులు నామాజి బి కే ఎస్ నాయకుడు మల్లప్ప కార్యకర్తలు



## స్నేహితుల దినోత్సవం సందర్భంగా
## డాక్టరేట్ అవార్డు గ్రహీతకు సన్మానం


స్నేహితులతో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ రేట్ అవార్డు గ్రహీత కాకర్ల భీమయ్య

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :** స్నేహితుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట పట్టణానికి చెందిన డాక్టరేట్ అవార్డు గ్రహీత కాకర్ల భీమయ్య కు తోటి మిత్రులు ఆదివారం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం సందర్భంగా చిననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను గుర్తు చేసుకుంటున్న నెమరు వేసుకున్నారు. తోటి మిత్రునికి డాక్టరేట్ అవార్డు రావడం అభినంద నీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ తను చేస్తున్న సేవ కార్యక్రమాలే డాక్టరేట్ అవార్డులు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు తదితరులు ఉన్నారు.

## స్నేహమేరా జీవితం

**-భూత్పూర్‌లో ఘనంగా స్నేహితుల దినోత్సవం**

**భూత్పూర్,ఆగస్టు 3,ప్రభాతవార్త :** ప్రపంచ స్నేహితుల దినోత్సవం(ఫ్రెండ్‌షిప్ డే) సందర్భంగా ఆదివారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో స్నేహితులు సెలబ్రెషన్స్ చేసుకున్నారు. పదేళ్ల చిన్నారుల మొదలు ఏడు పదుల వయోవృద్ధులు సైతం తమ చిన్ననాటి పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.ఐదు పదుల తమ పాట చిత్రాలను చూసుకుని నాడు నేడు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పరస్పరం స్వీట్లు తినిపించుకున్నారు.యాభయ్యేళ్ల క్రితం తాము చదువుకున్న రోజులకు గుర్తుగా తమ పాత చిన్ననాటి ఫోటోలను జ్ఞాపకంగా తెచ్చుకుని వాటని చూసుకుంటూ జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో ముగ్గురు చిన్ననాటి స్నేహితులు 52ఏళ్ల క్రితం కాలేజి రోజుల్లో కేవలం రూపాయికే తాము దిగిన బ్లాక్‌అండ్‌వైట్ ఫోటోను చూసి మురిసిపోయారు.ముగ్గురిలో ఒకరు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా రిటైర్ట్ పర్సన్ వేణుగోపాల్‌రావు కాగా, మరొకరు సీనియర్ జర్నలిస్టు గొడుగు వెంకటయ్య,ఇంకొకరు మొహ్మద్ సాధిక్ రాజకీయ నేతగా ప్రముఖంగా ఉన్నారు.

## సాంకేతిక సహాయకులంత ఐక్యంగా
## ఉండి హక్కులు సాధించుకోవాలి

**సాంకేతిక సహాయకులు సూర్మి రవికుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న సూర్మి రవికుమార్

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న సాంకేతిక సహాయకులంత ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సాంకేతిక సహాయకులు సూర్మి రవికుమార్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక సహాయకుల హక్కుల సాధన కోసం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు. సాంకేతిక సహాయ కులు అంతా ఐక్యంగా ఉండి అప్పులు సాధన కోసం పోరాడాలన్నారు. ముఖ్యంగా పే స్కేల్, ప్రమోషన్ల పాలసీ, అన్ని రకాల అలవెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులుతో తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక

**చిన్న చింతకుంట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మండల కేంద్రానికి రానున్నారని మండల తహసిల్దార్ ఎల్లన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ,కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు, కొత్త రేషన్ కార్డు లబ్ధిదారుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.. మాజీ ఎంపీ పోతుగంటి రాములు**

**మానవపాడు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఇచ్చే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం రాజోలి మండల కేంద్రంలో గృహ మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని దేశ భద్రత విషయంలో ప్రధాని ఎనలేని సేవలు చేశారన్నారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, రామ మందిరం సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్, కరోనా వ్యాక్సిన్, వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత బియ్యం సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, టాయిలెట్స్ అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే నిధులు ముద్ర లోన్లు పీఎం విశ్వకర్మ రైతు వేదికల నిర్మాణం వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు ,ఎరువుల రాయితీ ,తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ వైఫల్యాలు బిఆర్ఎస్ పార్టీ అవినీతి గురించి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ శర్మ, సంజీవరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు శశి కుమార్ గోపాలకృష్ణ, భగత్ రెడ్డి, నాగరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన మాజీ ఎంపీ పి.రాములు

**ఇటిక్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో మీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆదివారం నాగర్కర్నూల్ పార్లమెంటు మాజీ ఎంపీ పి. రాములు దర్శించుకొని ఆలయంలో పూజలు నిర్వహించారు. బిజెపి పార్టీ పిలుపుమేరకు అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రంలో జరిగే గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇది ఎంపీ రాములు హాజరవుతుండగా ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు బీచుపల్లి వద్ద స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించే ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం అక్కడి నుండి రాజోలిలో జరిగే కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి. రాజశేఖర్ శర్మ, నాగేశ్వర్ రెడ్డి. రామకృష్ణ, మహేష్, మల్లేష్, విజయ్, నరేష్, నరసింహ, వెంకట్రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల నూతన ఎస్సైగా రవి బాధ్యతలు

**నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు**

**ఇటిక్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా కె.రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కోప్పుల ప్రభాకర్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, మెడికల్ మద్దిలేటి యాదవ్, రామచంద్రారెడ్డి, పోతురాజు సోమనాద్రి, రాజ్ కుమార్, రాజు, శాంతన్న, అల్లా బకాష్, గోవర్ధన్, మాజీ ఎంపిటిసి రాముడు, మల్లికార్జున గౌడ్, వెంకటస్వామి, రంగారెడ్డి, అశోక్, రఫీ ఇబ్రహీం, తిరుమల్, మాజీ ఉపసర్పంచ్ హుస్సేన్, చిన్న మద్దిలేటి, రవి, రంగన్న, బ్రహ్మేశ్వర నాయుడు, మక్బూల్, భాష, రవి తదితరులు ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి నూతన ఎస్సై రవిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ అండర్ 23 విభాగంలో ధన్వాడ విద్యార్థుల ప్రతిభ

**ధన్వాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ధన్వాడ మండలానికి చెందిన నాగలక్ష్మి 55 కేజీల విభాగంలో బంగారు పతకం గీత 50 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ఆ ఇద్దరు విద్యార్థినీలను హైదరాబాద్‌లోని తన ఇంటికి పిలిపించి అభినందించారు. ఇద్దరు విద్యార్థినిలు త్వరలో జార్ఖండ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 21 నుంచి జరిగే ఆ పోటీల్లో మంచి ప్రతిభ చూపి మంచి పథకాలు సాధించాలని ఆశించారు. విద్యార్థులు మంచిగా రాణించడం పట్ల కృషి చేసిన కోచ్ శ్రీనివాసులును అభినందించారు. ఒక క్రీడాకారిణిగా క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చి సొంత ఊరికి, నియోజకవర్గానికి మరియు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటాం

**వెల్దండ, ఆగస్టు 3 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఎండి.ఆసిఫ్ అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా మృతి చెందిన తమ స్నేహితుడు కుటుంబానికి అండగా ఉంటామని స్నేహితులందరూ కలిసి రూ.32 వేలు సమకూర్చి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు మట్ట చంద్రకాంత్ గౌడ్, సాయిబాబా, మల్లేష్, వెంకటేష్, కొండల్, శ్రీను, సద్దాం, ఆనంద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పార్టీ అభివృద్ధికై పనిచేసిన కార్యకర్తలను గుర్తించాలి

**-డీసీసీ ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి**

**వంగూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కష్టకాలంలో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి ముత్యాల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని, పార్టీకి పని పనిచేస్తున్న వారికి పార్టీ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం జరుగుతుందని గట్టి నమ్మకంతో ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని తెలంగాణను దేశానికి దిక్సూచిగా మార్చిందన్నారు.

## విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలి

**ఎస్టీఎఫ్ఐ రజతోత్సవ పతాకావిష్కరణలో టీఎస్ యుటిఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కిష్టయ్య**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలని, విద్య ఆయా రాష్ట్రాల పరిస్థితులు, అలవాట్లు మాండలికాల ద్వారా శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందే విధంగా ఉండాలని టీఎస్ యుటిఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కిష్టయ్య అన్నారు. మహబూబ్ నగర్ లోని యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్టిఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) రజతోత్సవాల సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని టియస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి, మాజీ ఎస్.టి.ఎఫ్. ఐ. జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎన్. కిష్టయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ శాస్త్రీయ విద్యను భావితరాలకు అందించాలని అందుకు అనుగుణంగా జాతీయ విద్యా విధానం ఉండాలని, మూఢ నమ్మకాలను నిర్మూలించే విధంగా ఉండాలని డిమాండ్ చేశారు. నూతన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్, ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, జిల్లా కార్యదర్శులు ఎం.వేణుగోపాల్, ఎం.శ్రీనివాసులు, అజయ్, హేమంత్ కుమార్, కిష్ట్యానాయక్, సుదర్శన్, జయంతి, శివరాజ్, ఖాదరయ్య, శ్రీనివాసులు వివిధ మండలాల బాధ్యులు శంకర్, అయూబ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పెబ్బేటి గోవర్ధన్ రెడ్డి మిత్ర బృందం**

**దేవరకద్ర, ఆగస్టు 3 ప్రభాతవార్త:** 2005 , 2006 టెన్త్ బ్యాచ్ పేరూరు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు, పేరూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరు కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా కౌకుంట్ల మండల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వెంకటగిరి పెబ్బేటి గోవర్ధన్ రెడ్డి కూడా పాల్గొని తన యొక్క ఆత్మీయ అనుభూతిని తెలియజేశారు. పూర్వ విద్యార్థులం కలుసుకోవడం వల్ల చాలా సంతోషంగా ఉన్నదని, అదేవిధంగా గురువులు సూర్యనారాయణ, రామకృష్ణ, అశోక్, నారాయణమూర్తి, రాజేందర్ రెడ్డి, సుదర్శన్, బాలయ్య, రెహమాన్ సార్ వాళ్లను సత్కరించుకోవడం కూడా చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకొని, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులు

# వెల్టూర్ గుందిమల్లతో బనకచర్లకు చెక్ పెడదాం!

**తెలంగాణ సాగినీటి వాటా 60 టీఎంసీల వినియోగం.**

**ఆంధ్ర కుట్రలకు తెలంగాణ ప్రభుత్వం తరపున బుద్ధి చెబుదాం!**

**ఆనకట్ట నిర్మాణం గురించి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు జూపల్లి సూచన!**

**చిన్నంబావి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** కృష్ణ గోదావరి నదులపై అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం అనుమతి లేని ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని పది సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆంధ్ర పాలకుల కుట్రలకు తెలంగాణ పాలకులు బలవుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు రావు అన్నారు. కృష్ణ, గోదావరి నదులపై తెలంగాణ నీటి వాటా తేల్చాలని దానికోసం తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిపై జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం గుందిమల్ల గ్రామం ఒకవైపు, మరోవైపు వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామం దగ్గర వెల్టూరు గుందిమల్ల ఆనకట్ట నిర్మాణంతో కృష్ణా నదిలో ప్రస్తుతం ఉన్న శ్రీశైలం నీటి లెవెల్ 885 అడుగుల మేరకే ఆనకట్ట నిర్మించి సుమారు 60 టీఎంసీల వాటా నీటిని, మరో 60 టీఎంసీల వరద జలాలను వాడుకునే వెసులుబాటు వెల్టూరు గుందిమల్ల ప్రాజెక్టు తో సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు సూచించారు. శనివారం చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో



కృష్ణానదిని వీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

33/11 సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఉపముఖ్యమంత్రికి మంత్రి జూపల్లి కృష్ణారావు కృష్ణానదిని చూపిస్తూ ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 65 గ్రామాలను, 40 వేల సారవంతమైన భూములను, ఇండ్లు సర్వం కోల్పోయామని, నాడు అరకొర పరిహారాలతో రైతులకు పరిహారం అందించడంలో అన్యాయం జరిగిందని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కల్పించడంలో గత ప్రభుత్వాలు 11వేల కుటుంబాలకు విద్యా, ఉద్యోగ, గృహ నిర్మాణాలలో నిర్వాసితుల కుటుంబాలకు జీవో 98 ద్వారా ఉద్యోగాలు కల్పించడంలో కూడా అన్యాయం జరిగిందని మంత్రి జూపల్లి సూచించారు. గతంలో జరిగిన పలు నష్టాల నుండి తేరుకోవడానికి వాటాగా సబ్మర్చ్ గ్రామాలకు దక్కాల్సిన జూరాల నీరు సైతం రాకపోవడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని అందుకే ఆంధ్రప్రదేశ్ కృష్ణా, గోదావరి నదులపై అక్రమ ప్రాజెక్టులకు బుద్ధి చెప్పడానికి వెల్టూరు గుందిమల్ల బ్యారేజ్ నిర్మాణం చేపట్టి తగిన బుద్ధి చెప్పాలని మంత్రి జూపల్లి సూచించారు. దీంతో స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కొల్లాపూర్ సభలో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పాలకుల తప్పిదాల వల్లే 10 ఏళ్లు వాటా నీటిని కోల్పోయామని, తాత్కాలిక ఒప్పందాలతో 299 టీఎంసీలతో ఒప్పందాలను చేసుకోవడం సిగ్గుచేటని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్ర ప్రభుత్వం బనకచర్ల ఎలా కడుతుందో చూస్తామని, తెలంగాణ సాగునీటి వాటా తేల్చాకే ఏ నిర్మాణాలైనా చేపట్టాలని ఆంధ్రను హెచ్చరించారు. వెల్టూరు గుందిమల్ల ప్రాజెక్టుతో తెలంగాణ నీటి వాడా కోసం కృషి చేస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. శనివారం వెల్టూరు గ్రామంలో బ్యారేజ్ సాధన సమితి నాయకుల విన్నపం మేరకు కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాజెక్టు పూర్తి వివరాలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సూచించారు.

త్వరలోనే తెలంగాణ వాటా నీటి వినియోగం కోసం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు చేపడతామన్నారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాలని వారు కోరారు. త్వరలోనే మంత్రివర్గ సమావేశంలో ప్రాజెక్టు వివరాలపై పూర్తి వివరాలు సేకరించి నిర్ణయం తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, జూపల్లి అరుణ్, బ్యారేజ్ సాధన సమితి నాయకులు పెరుమాల శ్రీనివాస్, పెద్ద మల్లయ్య, వెంకటేశ్, తిరుపతయ్య, మద్దూరు నాగరాజు యాదవ్, కాశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నుంచి బిసి రిజర్వేషన్‌కు తొలి అడుగు

మొదటిపేజీ తరువాయి భాగం..

చేయడం లేదని, కొర్రీలు వేస్తుందని ఆయన ఆరోపించారు. మంద కృష్ణ మాదిగని మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్ని విజయాలైనా సాధించవచ్చు అని ఆయన చెప్పారు. ప్రస్తుతం చట్టసభల్లో బిసిలు చాలా తక్కువగా ఉన్నారని, వారికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటుగా అంతిమంగా చట్ట సభల్లో సైతం రిజర్వేషన్ అమలు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి బిసిలు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న బిసి నాయకులను ఢిల్లీకి పిలిచి బిసి రిజర్వేషన్ అమలు కోసం రాహుల్ గాంధీ మార్గంలో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు 42 రిజర్వేషన్ అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు ఢిల్లీలో ధర్నా చేస్తున్నామని ఆయన తెలిపారు. బిసి రిజర్వేషన్ అమలు చేయకపోతే బిసిలే బిజేపి పార్టీని పాతాళంలోకి తొక్కుతాయని ఆయన హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం భవిష్యత్తు లో ఎటువంటి కార్యక్రమాలకైనా అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. బిసిలు సంఘటితంగా ఉండాలని బిసి రిజర్వేషన్ అమలు కోసం అందరూ కలిసి రావాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, 33 జిల్లాలో బిసి భవనాలు నిర్మించేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్పి వెంకటేష్, గోపాల్ యాదవ్ నాయకులు మైత్రి యాదయ్య, గోనేల శ్రీనివాస్, వెంకట నర్సయ్య, శ్రీనివాస్ సాగర్, కృష్ణ ముదిరాజ్, పురుషోత్తం, గుండా మనోహర్, సంజీవరెడ్డి , ఎల్లంగారి భరత్ కుమార్, బుగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశ ధర్మాల రక్షణకై కంకణ బద్ధులవుదాం

**ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము**

**బిజినేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** సమాజములో దేశ, ధర్మాల పట్ల ప్రజలు కంకణబద్ధులగుటకు రక్షాబంధన్ ప్రేరణ కలిగిస్తుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పత్తికొండ రాము పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం వ్యవసాయ పరిశోధన స్థానం ఆంజనేయస్వామి ఆలయంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యవక్తగా పాల్గొన్నపత్తికొండ రాము మాట్లాడుతూ రాఖీ యొక్క ప్రాముఖ్యత కుటుంబ సరిహద్దులను దాటి, ప్రేమ, రక్షణ ,సోదర బంధాన్ని సూచిస్తుంది అన్నారు. ప్రపంచాన్ని జయించాలనుకున్న గ్రీకు రాకుమారుడు అలెగ్జాండర్ భారత్‌పై దండెత్తినప్పుడు జీలం నది ఒడ్డున పురుషోత్తమునితో యుద్ధం జరుగుతున్న సమయంలో అలెగ్జాండర్ భార్య రుక్సానా తన మేలుకోరి భారత ఉపఖండం వాయువ్య భాగాన్ని పాలిస్తున్న రాజు పురుషోత్తమునికి రాఖీ కడుతుంది చెప్పారు. సోదరి సౌభాగ్యం కోరి పురుషోత్తముడు అలెగ్జాండర్‌ను ప్రాణాల తో విడిచిపెట్టాడని చరిత్ర చెబుతున్నది అని దానినే రక్షగా రక్షా బంధన్ పిలుస్తున్నారన్నారు. రాఖీ పండగ వ్యక్తిగత భద్రత గురించి కాదని సమాజం పట్ల మన బాధ్యతలను నెరవేర్చడానికి, మన సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడుకోవడానికి ప్రపంచ శాంతి శ్రేయస్సుకు మార్గం సుగమం చేసే సార్వత్రిక సోదర వాతావరణాన్ని ప్రోత్సహించడానికి రక్షా బంధన్ మనల్ని ప్రేరేపిస్తుంది చెప్పారు. రాజకీయాలకు అతీతంగా దేశ, ధర్మాల కొరకు జాగృతమై ఉండాలని వారు స్పష్టంచేశారు. రక్షా బంధన్ కు జాతీయ ప్రాముఖ్యత ఉందని పేర్కొంటూ, ఈ పండుగను జరుపుకోవడం హిందూ సంస్కృతిని కాపాడుకోవడానికి దానిలో పొందుపరచబడిన విలువలను జీవించడానికి ఒక మార్గమని స్పష్టం చేశారు. నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష.. మనమిద్దరమూ కలిసి దేశానికి రక్ష.. అన్న సూక్తిని రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టుకొని చెప్పుకోవడం మన సంప్రదాయం గా అభివర్ణించారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వీహెచ్‌పి జిల్లా అధ్యక్షులు శివయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు గాడి సురేందర్ అర్చకులు సురేష్, లక్ష్మయ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేట గాంధీనగర్ చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలి

**చేనేత కార్మిక సంఘం టియుసిఐ అనుబంధం డిమాండ్**

**నారాయణపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నారాయణపేట గాంధీనగర్ చేనేత కార్మికులకు సొసైటీలో సభ్యత్వం కల్పించి ఇండ్లు రిజిస్ట్రేషన్ చేయాలని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్, బి నరసింహ, కెంచె నారాయణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో గాంధీనగర్ తాయమ్మ గుడి ప్రాంగణంలో చేనేత కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951 సంవత్సరంలో ఏర్పడిందన్నారు. దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అప్పట్లో గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరఫున వంద మందికి ఇండ్లు నిర్మించి చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారన్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇండ్ల పట్టాల విషయంలో కార్మికుల గోడు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత మగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయమన్నారు. ఇప్పుడున్న సహకార సంఘంలో 72 సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు నారాయణపేట పట్టణంలో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న జీవనం కొనసాగిస్తున్నా రన్నారు. కార్మికులకు జౌళి శాఖ అధికారి ఎ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నరసింహులు, నాగేందర్, కమలాపూర్ మహేష్, నందు, అంబదాస్ , వెంకట్రావు, ప్రవీణ్ శంకర్, నాగేందర్, మహాదేవ్, అనంతమ్మ, లక్ష్మి ..., సచిన్, నవీన్, నిఖిల్, నరేష్, అభి, జై, రాకేష్, శ్రీధర్, గణేష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు రీసర్వే చేయండి : మాజీ ఎంపీటీసీ మౌలాలి

**మాగనూర్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** సంగంబండ బీమా రిజర్వాయర్ ముంపు గ్రామంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2010లో నెరడగం గ్రామాన్ని పునరవాస కేంద్రంగా జీవో ఇచ్చినట్లు మాజీ ఎంపిటిసి మౌలాలి ఆయన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2011,12 సంవత్సరంలో ఫైవ్ మెన్ కమిటీ ఇండ్లను సర్వే చేసి 746 ఇండ్లకు నెంబర్లు వేసి అధికారులు నివేదికను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 150 షెడ్ల నిర్మాణాలు అక్రమమేనని అన్నారు. గ్రామంలో కొందరు లీడర్ల అండదండలతో అక్రమ షెడ్లు వెలిసినట్లు తెలిపారు. గతంలో అధికారులు ఇంటి సర్వే నివేదికను తప్పుల తడకగా ప్రభుత్వానికి నివేదికను అందించారని ఆరోపించారు. రికార్డులల్లో ఇంటి స్థలం ఎక్కువ ఉంటే తక్కువగాను, తక్కువ ఉన్న స్థలం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించమన్నారు. వాస్తవిక ఇంటి కొలతలను గుర్తించేందుకు మరోమారు ఇంటి స్థలల రిసర్వే చేసి పేదలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో గ్రామస్తులకు పునరవాస డబ్బులు ఇప్పిస్తామని రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే, మంత్రుల పేరు చెప్పి గ్రామస్తులను కొందరు నాయకులు మోసం చేసినట్లు మండిపడ్డారు. అధికారులు గ్రామం ముంపుకు గురి కాదని నివేదికలు ప్రభుత్వానికి పంపిన, బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు వ్యతిరేక రిపోర్ట్ చెప్పకుండా అతి త్వరలో పరిహారం ఇప్పిస్తామని మభ్యపెట్టారన్నారు. గత ప్రభుత్వ హయంలో నిర్లక్ష్యం తప్ప ప్రజలకు మేలు జరగలేదని, ప్రజా ప్రభుత్వంలో ఉన్న మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో పునరవాసం డబ్బులు వచ్చేటట్లు కొట్లాడుతామన్నారు. గ్రామానికి మేలు చేసేందుకు పార్టీతో పనిలేదని పరిహారం వచ్చే విషయంలో అన్ని పార్టీల నాయకుల సమన్వయం సహకారంతో ముందుకెళ్తామన్నారు. జీవో ఇచ్చిన ప్రజా ప్రభుత్వమే పునరవాస డబ్బులు చెల్లించే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

## ఆపదలో ఆదుకుందాం : సాయం చేసేందుకు ముందుకు రండి

**మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకుందామని, సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని, మహబూబ్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో షిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 390 వారాల నుండి భజనలు చేయడం సేవా దృక్పథంతో ముందుకు సాగడం అభినందనీయమని, ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడంలోనే మనసుకు ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు. వేసవిలోనే కాకుండా నిరంతరం తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మంది దాహాన్ని తీర్చడం అభినందనీయమని పేర్కొన్నారు. మానవత దృక్పథంతో ప్రతి ఒక్కరు సేవా మార్గంలో ప్రయాణించాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఎల్లప్పుడు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవ చేసినందుకే రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. సేవ చేసినప్పుడు కలిగిన సంతోషం ఎల్లప్పుడు మదిలో నిలిచిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, నరేష్, యాదయ్య, రాఘవేందర్, అరవింద్, మనోహర్, సాయి ప్రకాష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆనంద్ గౌడ్

## సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

దృష్టికి తీసుకొస్తే ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యాబోధనలో విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా ప్రభుత్వనిబంధనల ప్రకారం తమ విధి నిర్వహణను కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉపాధ్యాయులు మహిళలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9లోపు పూర్తి ప్యాకేజీ చెల్లిస్తాం..

మొదటిపేజీ తరువాయి భాగం..

తారీకు లోపు ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులను పూర్తిగా చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసితులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అనిరుద్ రెడ్డి గవర్నమెంట్ అని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం , డిప్యూటీ సీఎం, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉమ్మడి జిల్లాకు చెందిన వారిని అందరికీ అండగా ఉంటామని, ప్రాజెక్టులు పరుగులు పెడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలోను ఎక్కడ రాజీ పడకుండా నిధులను తీసుకొచ్చి అనుకున్న పనులని పూర్తి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమానికి నిర్వాసిత ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న ఆర్యవైశ్య మహాసభ నేతలు




ఆలయ సన్నిధిలో ఆర్యవైశ్య మహాసభ నేతలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య మహాసభ నేతలు మల్లికార్జున అన్నసత్రం ఛైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, అన్న సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ, కార్యదర్శి బలస శ్రీరాములు, డైరెక్టర్లు మేడిశెట్టి సురేష్, ఉప్పల శ్రీధర్‌లు ప్రోటోకాల్ ద్వారా ఆలయ ప్రధాన అర్చకులు చేత స్వామివారిని ప్రత్యేక స్పర్శ దర్శనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## కోలాటం మాస్టర్ శివకుమార్‌కి రాష్ట్రస్థాయిగుర్తింపు

**అయిజ, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవబండ గ్రామానికి చెందిన కోలాటం మాస్టర్ శివకుమార్ కి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాదులోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సంస్కృతి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవం 31వ సువర్ణకంకరణ అవార్డు సంబరాల్లో మాస్టర్ శివకుమార్ గ్రూప్ వారు కోలాటం సభ్యులతోపాటు వివిధ కళలలో 9 రాష్ట్రాల కళాకారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మన తెలంగాణా రాష్ట్రం తరపున ఏకైక వ్యక్తిగా శివకుమార్ టీం మొదటి స్థానంలో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా పల్లెటూరు దేవబండ గ్రామానికి చెందిన వ్యక్తి ఇలా రాష్ట్ర స్థాయి లో తన సత్తా చాటడం మండలం తో పాటు గ్రామానికి గర్వకారణం గా ఉందని మండల నాయకులతో పాటు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి, రెడ్డి రాజగోపాల్ రెడ్డి సినీ యాక్టర్ జార్జారావు, శివాజీ రాజు సినీ యాక్టర్, తొమ్మిది రాష్ట్రాల యాక్టర్స్ రాజకీయ నాయకులు మరి కళాకారులు పాల్గొన్నారు.

